క్లుప్తంగా

బీజేపీకి లంకా దహనం తప్పదు..



జనగామ: ఎమ్మెల్సీ కవితకు ఈడీ జారీ చేసిన నోటీసులను రాష్ట్రంలోని రెండు కోట్ల మంది ఆడపడుచులకు ఇచ్చినట్టుగా భావిస్తున్నామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం.. కవిత విషయమై ఆయన మాట్లాడారు. ఉక్కు లాంటి మనిషి కేసీఆర్‌ను ఎదుర్కోలేక కవితపై పాచికలు వేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని 130 కోట్ల మంది ప్రజలు భగ్గుమంటే లంకా దహనంలా బీజేపీ తుడుచుకు పెట్టుకుపోతుందని హెచ్చరించారు. కవితకు ఇచ్చిన నోటీసును తాము స్వాగతిస్తున్నామని, అయితే దేశ ప్రజలు బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకు సన్నద్ధమవుతున్నారని చెప్పారు.

సభకు భారీగా తరలింపు



కొడకండ్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశానికి బుధవారం మండలం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివెళ్లారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు అన్ని గ్రామాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కేటీఆర్ సభకు మహిళలను తరలించారు.

పాలకుర్తి: డివిజన్ కేంద్రంలో నిర్వహించిన భారీ సభకు పాలకుర్తి నుంచి మహిళలు భారీగా తరలివెళ్లారు. మండలం నుంచి సుమారు 10 వేల మంది తరలివెళ్లారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చిల్పూరు: మండలంలోని రాజవరంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన రూ. 20 లక్షలతో బుధవారం పనులను ప్రారంభించారు. గ్రామ సమీపంలోని త్రికుటాలయం సమీపంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మారేపల్లి కృష్ణమోహన్‌రెడ్డి, శ్యాం కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా హంగు ఆర్భాటం లేకుండా ప్రజ లు మెచ్చిన విధంగా పనిచేస్తామన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి



లింగాలఘణపురం : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ జయశ్రీ అన్నారు. మండలంలోని ఆశ వర్కర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల మిషన్ భగీరథ సభ్యులకు మూడురోజులు జరిగే శిక్షణను ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. ఎస్‌బీఎం జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్, ఎస్‌బీఎం ఎంఐఎస్ రాజన్న పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున్, నర్మెట ఎంపీఓలు అరవింద్, సుమన్, ఏపీఎం నరేందర్, పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన గాదెపాక ప్రశాంత్ కుటుంబానికి బుధవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిదురాల శ్రీనివాస్ సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, టైలర్ యాకన్న పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కొడకండ్ల : స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ తాటి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్ల మార్పు, నూతన మీటర్ల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, సర్వీస్‌ల రద్దు అంశాలపై వినియోగదారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు.



చిల్పూరు : సన్మాన సభలో సర్పంచ్ తిరుమల



లింగాలఘణపురం : కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ



జఫర్‌గఢ్ : మహిళా సిబ్బందికి సన్మానం



బచ్చన్నపేట : కేక్ కట్ చేస్తున్న మహిళలు

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- ఘనంగా మహిళా దినోత్సవం

జనగామ/జనగామ రూరల్: మహిళలు అన్ని రంగా ల్లో రాణించాలి.. వారు అభివృద్ధి చెందితేనే సమాజం బాగుపడుతుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు వైభంగా జరిగాయి. పట్టణంలోని భ్రమరాంబ గార్డెన్స్‌లో మున్సిపల్ (మెప్మా), డీఆర్‌డీఏ(సెర్ప్), మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలు రుద్రమదేవిని స్ఫూర్తిగా తీసుకుని సమస్యలను పరిష్కరించుకుంటూ ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచి రాజకీయ ఎదుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని చెప్పారు. మహిళలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తోపాటు పలు పథకాలు అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు బ్యాంక్ లింకేజీ రుణాలు రూ.131 కోట్లు, 29,239 మందికి అభయ హస్తం కింద రూ.9 కోట్లు, 64వేల మందికి రూ.8.50 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు సమాజంలో అధిపత్యం, హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన భరత నాట్యం, కూచిపూడి, లంబాడ నృత్యాలు ఆకట్టుకున్నాయి. చౌడారం కేజీబీవీ పాఠశాల విద్యార్థుల విన్యాసాలకు మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి రూ.10 వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు జి.పద్మ, జిల్లా సంక్షేమాధికారి జయంతి, మున్సిపల్ చైర్మన్ రజిత, ఎంపీపీ మేకల కళింగ రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ విజయ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు బోల్లం శారద, కౌన్సిలర్ అనిత, పద్మ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



జనగామ రూరల్ : మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



జనగామ రూరల్ : విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



నర్మెట : ఉపాధ్యాయులకు సన్మానం



కొడకండ్ల : ఆశ వర్కర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



రఘునాథపల్లి : సన్మానం పొందిన మహిళలు..



తరిగొప్పుల : మాట్లాడుతున్న జ్యోత్స్న



దేవరుప్పల : దేవరుప్పల నుంచి తొర్రూరుకు బయలు దేరిన మహిళలు, ప్రజాప్రతినిధులు



జనగామ : సీజేఐటీలో...



జనగామ : సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



జనగామ : ఐద్వా ఆధ్వర్యంలో..



జనగామ : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..



జనగామ : బీఆర్‌వీఎస్ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో..



జనగామ : సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో



జనగామ: జిల్లా జనరల్ ప్రభుత్వ ఆస్పత్రిలో..



జనగామ : బీజేపీ ఆధ్వర్యంలో



జనగామ : శామీర్‌పేట గిరిజన పాఠశాలలో



జనగామ : టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో

మహిళల ఆశీర్వాదంతోనే ఈస్థాయికి ఎదిగాను

- ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన తాను చదువుతో పాటు మహిళల ఆశీర్వాద బలంతో పిల్లల డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎదిగానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఉద్వేగంగా తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద డీఆర్‌డీఏ, సెర్ప్ సౌజన్యంతో నియోజకవర్గ స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు మహిళలతో కోలాటాలు, డీజే సౌండ్స్ పాటలతో ఉత్సాహంగా ఎమ్మెల్యే రాజయ్య తదితరులు ర్యాలీగా వెళ్లారు. అనంతరం స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారపాక రవి, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, డీపీఎం వరలక్ష్మీ డీఆర్‌డీఏ, సెర్ప్, ఐసీడీఎస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

పాలకుర్తి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐప్వా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ వర్కర్స్, ఆశ కార్మికులు, గ్రామ పంచాయతీ వర్కర్లను ఆహ్వానించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఐప్వా నాయకురాలు రజిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఏఐటీయూసీ నాయకుడు మామిండ్ల రమేశ్ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.సర్వర్, జీడి సోమయ్య, మామిండ్ల స్వర్ణ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

చిల్పూరు : కొత్త మండలాల్లో సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని టీపీసీసీ రాష్ట్ర నాయకుడు బొల్లెపల్లి కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో నారగోని పరమేశ్వర్ గృహంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలాలు ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా నేటికి కార్యాలయాలకు సొంత భవనాలు, సరైన రోడ్లు లేక పోవడం సిగ్గుచేటన్నారు. అందరికి ఆమోదయోగ్యంగా ఉండాలనే తెలంగాణలో కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం 5 ఏళ్లు కావస్తున్నా అభివృద్ధి నోచుకోలేదన్నారు.

జోడో యాత్రను జయప్రదం చేయండి

నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రే వంత్‌రెడ్డి చేపట్టే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు జయపాల్‌రెడ్డి, గట్టయ్య, దేవి తిరుపతిరెడ్డి, లవన్‌కుమార్, భాస్కర్‌రె డ్డి, బాలరాజు, రాజేశ్వర్, పవన్, రాంచంద్రునాయక్, చందులాల్, రాజయ్య, రవి, పాల్గొన్నారు.

మహిళా భవన నిర్మాణ పనులు ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా భవనం నిర్మాణం కోసం సర్పంచ్ చల్లా ఉమా, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా వార్డు సభ్యులు, మ హిళా కోఆప్షన్ సభ్యులు, మహిళా పారిశుద్ధ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, మహిళా సంఘం వీఓఏలను, కార్యదర్శులను సన్మానించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మహిళలందరూ ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మహిళ భవన నిర్మాణాన్ని ఆరు నెలలలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి

నిధులు మంజూరు చేయాలి

చిల్పూరు: గ్రామంలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు తదితర సౌకర్యాల కోసం ప్రత్యేక నిధులు మంజూరుచేయాలని మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కోరారు. కడియం స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలి పారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు గాదె జయపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గుర్రపు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

ఇన్నోవా, బైక్ ఢీ..

ముగ్గురికి గాయాలు

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్సై వినయ్‌కుమార్ కథనం ప్రకారం... హనుమకొండ నుంచి ద్విచక్రవాహనంపై రఘునాథపల్లికి వెళ్తున్న బిర్రు సందీప్(రఘునాథపల్లి) అభి (మల్లంపల్లి), నిరోషాలు వెళ్తున్నారు. బైక్‌లో పెట్రోల్ లేకపోవడంతో యూటర్న్ తీసుకుని పెట్రోల్ పోయించుకుని తిరిగి బంక్ నుంచి బయటకు వస్తుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వెళ్తున్న ఇన్నోవా కారు ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించి ఇన్నోవా డ్రైవర్ రజాక్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



బచ్చన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న మహిపాల్‌రెడ్డి

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన దామెర రాజ్‌కుమార్ ఇల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రూ.5 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. బాధితుడి కుమార్తె దీక్ష ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. విద్యార్థులు పోగు చేసిన రూ.1,500 ఉపాధ్యాయుల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని బసిరెడ్డిపల్లిలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బండకింది న ర్సింహులు కుటుంబ సభ్యులకు టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పంపించిన డబ్బులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గార్లపాటి మహిపాల్‌రెడ్డి బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ హాథ్‌సే హాథ్ జోడో యాత్రకు వచ్చిన లక్ష్మయ్య ఇచ్చిన హామీ మేరకు డబ్బులను అందించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, కనుకయ్య, అయిలయ్య, కర్ణాకర్, బుచ్చిరెడ్డి, వెంకటేష్, భాస్కర్, ఎల్లయ్య, సాంబయ్య, అంజయ్య, చందు, నర్సింహులు, బీర య్య, అయిలయ్య, రామయ్య, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాజకీయ పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని సముద్రాల సర్పంచ్ గుండె విమలన ర్సయ్య అన్నారు. మండలంలో ని సముద్రాల గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్ర స్తుత వేసవికాలం దృష్ట్యా తాగునీటి స మస్యపై ప్రత్యేక దృష్టికి సారించామన్నా రు. గ్రామంలో పారిశుద్ధ్య, వీధిదీపాలు తదితర స మస్యలపై ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామన్నారు.



గ్రామ సభలో మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న సర్పంచ్, సిబ్బంది

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



బచ్చన్నపేట : స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు 1993–94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పరీక్షప్యాడ్లను బుధవారం అందించారు. తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమవంతు సహాయం చేయాలనే సంకల్పంతో ప్యాడ్లను అందించామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నీలం వేణు, మూర్తి, పూర్వ విద్యార్థులు గుర్రపు బాల్‌రాజు, పులిగిల్ల పూర్ణచందర్, మహాత్మాచారి, బాలసిద్దులు, వెంకటేష్, సతీష్, యాకూబ్, ఈశ్వర్, శ్రీనివాస్, మల్లికార్జున్, దివాకర్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.